క్లుప్తంగా

ఇంటి పన్ను చెల్లించని రెండిళ్లు సీజ్

బోడుప్పల్: ఇంటి పన్ను బకాయిలు చెల్లించని రెండిళ్లను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని అన్నపూర్ణనగర్‌లో ఓ ఇంటి యజమాని రూ.1,18,972లు, అంజయ్య ఎన్‌క్లేవ్‌లో ఓ ఇంటి యజమాని రూ.60,926లు ఇంటి పన్ను బకాయి ఉన్నారు. వారికి అధికారులు పన్ను బకాయిలు చెల్లించాలని రెడ్ నోటీసులు జారీ చేశారు. అయినా చెల్లించ లేదు. దీంతో ఇంటి డ్రైనేజీ కనెక్షన్ తొలగించారు. అయినా చెల్లించకపోవడంతో బుధవారం గేట్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పద్మజారాణి మాట్లాడుతూ ఇంటి పన్ను బకాయిలు సకాలంలో చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

బ్లాక్ టికెట్లు విక్రయిస్తున్న నలుగురు అరెస్టు

ఉప్పల్: ఇండియా, న్యూజిలాండ్ మ్యాచ్‌ల మధ్య జరుగుతున్న వన్‌డే మ్యాచ్ టికెట్లను అధిక రేట్లకు బ్లాక్‌లో విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను ఉప్పల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దాదాపుగా 24 టికెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

21న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

సనత్‌నగర్: సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారానికి కన్స్యూమర్ గ్రీవెన్సెస్ సమావేశాన్ని ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు సనత్‌నగర్ ఏడీఈ అమర్‌నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. సనత్‌నగర్‌లోని ఆల్విన్ సబ్‌స్టేషన్ ఆవరణలో జరిగే ఈ సమావేశంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల నుంచి సమస్యలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలతో పాటు బిల్లుల్లో హెచ్చుతగ్గులు విషయాలపై ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చన్నారు.

ట్రాఫిక్ పోలీసుల సేవలు మరువలేనివి



కంటోన్మెంట్: కరోనా విపత్కర సమయంలో ట్రాఫిక్ పోలీసులు అందించిన సేవలు మరువలేనివని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మారేడుపల్లి సేవా కేంద్రం ఇన్‌చార్జ్ మంజు దీదీ అన్నారు. మారేడుపల్లి కేంద్రంలో బేగంపేట ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ పరిధిలో పనిచేసే పోలీసులతో పాటు ఏసీపీ శంకర్ రాజును బుధవారం సన్మానించారు. నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యే ట్రాఫిక్ పోలీసులు మెడిటేషన్ చేయాలని దీదీ మంజు సూచించారు. అనంతరం దీదీ సునీత ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేకంగా మెడిటేషన శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో దీదీ బిందు, రంజన్ భాయ్, వెంకట సుబ్బయ్య, బీకే సుహాస్ పాల్గొన్నారు.

దేశ భద్రతలో సీఆర్‌పీఎఫ్ జవాన్ల సేవలు మరువలేనివి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని సీఆర్‌పీఎఫ్‌లో దివ్యాంగ వారియర్ జవాన్లకు సీఎస్‌ఆర్ ద్వారా హీరో మోటో కార్ప్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచితంగా 16 వాహనాలను బుధవారం ఎన్‌సీడీఈ ఛైర్మన్, ఐపీఎస్, ఐజీపీ మహేష్‌చంద్ర లడ్డా ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భద్రతలో సీఆర్‌పీఎఫ్ జవాన్ల సేవలు, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సీఆర్‌పీఎఫ్ జవాన్ల వీరోచిత పోరాటం మరువలేనివన్నారు. వారి కుటుంబాలను సైతం లెక్కచేయకుండా దేశ సేవలో నిమగ్నమవుతారన్నారు. యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ల త్యాగాలు వృథాకావన్నారు. అనంతరం 16 మంది దివ్యాంగ వారియర్ జవాన్లకు ఉచితంగా రిట్రోఫిట్ చేయబడిన వాహనాలను హీరో మోటోకార్ప్స్ యాజమాన్యం అందచేశారు. కార్యక్రమంలో ఎన్‌సీడీఈ డైరెక్టర్, డీఐజీ జీసీ ఆర్ఆర్‌వై.అనిల్‌మింజ్, హీరో మోటో కార్ప్స్ లిమిటెడ్ ఏఎస్ఎం వినీత్, సీఆర్‌పీఎఫ్ అధికారులు, దివ్యాంగ వారియర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన అధికారులు

కీసర: గ్రామాల్లో నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఆర్‌డీఏ అధికారి పద్మజారాణి అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలో వివిధ రకాల మొక్కల పెంపకం చేపట్టి హరితహారంలో భాగంగా మొక్కలను నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శులు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



అసంపూర్తిగా చెంగిచర్ల ప్రధాన రహదారి



రోడ్డు మధ్యలో డివైడర్ కోసం వదిలిన ప్రదేశం



స్తంభించిన ట్రాఫిక్

సగంసగం.. ఆగమాగం..

- అసంపూర్తిగా చెంగిచర్ల రోడ్డు పనులు
- రోడ్డుకు ఇరువైపులా అక్రమ పార్కింగ్
- తరచూ రోడ్డు ప్రమాదాలతో భయం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

బోడుప్పల్: నాలుగేళ్ల క్రితం చేపట్టిన చెంగిచర్ల ప్రధాన రహదారి పనులు నిధులు లేక ఆగిపోయాయి. 100 అడుగుల రోడ్డుతో పనులు ప్రారంభించి సగం రోడ్డు వేసిన అధికారులు నిధులు లేకపోవడంతో మధ్యలోనే వదిలేసి వెళ్లారు. దీంతో ప్రస్తుతం ఉన్న రోడ్డు ప్రమాదకరంగా మారింది. అసంపూర్తిగా ఉన్న రోడ్డు వల్ల రాత్రిపూట వాహన ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయి. అంతేగాకుండా చర్లపల్లి ఐఓసీ కంపెనీకి వచ్చే ఆయిల్ ట్యాంకర్లను ప్రధాన రహదారికి ఇరువైపులా అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఆగిన ప్రధాన రహదారి పనులు..

2018 సంవత్సరం జనవరి 31న ఎన్ఎఫ్‌సీ నుంచి చెంగిచర్ల మీదుగా మేడిపల్లి చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు పనులను హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపట్టింది. టెండర్ ప్రక్రియ చేపట్టి పనులను కూడా ప్రారంభించింది. 100 అడుగుల బీటీ రోడ్డు వేసి మధ్యలో డివైడర్ చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా 2020 సంవత్సరంలో రోడ్డు పనులను చేపట్టారు. కాంట్రాక్టర్ చెంగిచర్ల ప్రధాన రహదారిలో ఒక వైపు రోడ్డు బీటీ రోడ్డు వేశారు. ఇంతలో ఏమైందో ఏమోగానీ నిధులు లేవంటూ కాంట్రాక్టర్ పనులు ఆపేశాడు.

ప్రమాదాలకు నిలయంగా..

చమురు సంస్థలకు చెందిన భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు చేపట్టిన 100 అడుగుల బీటీ రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేశారు. దీంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేగాకుండా చెంగిచర్లలో ఉన్న జంతు వధశాలకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం, రాత్రి వేళలో వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళలో రోడ్డు సరిగా లేకపోవడంతో పాటు వీధి లైట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే విషయంపై స్థానికులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పనులు ప్రారంభించాలి..



అసంపూర్తిగా నిలిచిపోయిన చెంగిచర్ల రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్లాటర్ హౌస్‌కు వచ్చే ఉద్యోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ కోసం వదిలిన స్థలంలో వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం.

– కొత్త సుశాంత్‌గౌడ్, చెంగిచర్ల

సమస్యలను వెంటనే పరిష్కరిస్తా



రెడ్డి కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్

బోడుప్పల్: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. రెడ్డి కాలనీలో బుధవారం పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి..

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ శారదానగర్‌లో జరుగుతున్న రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కాలనీలోని సమస్యలను కాలనీవాసులతో మాట్లాడి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. శారదానగర్‌లోని రంగా టవర్స్ నుంచి ఆనంద్‌బాగ్ వరకు నూతన రోడ్డుకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మీ, కాలనీ వాసులు శాంత, పద్మ, దుర్గ, సింహాద్రిరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించండి

మల్కాజిగిరి: కాలనీల్లో ప్రజల నుంచి వచ్చే సమస్యలపై స్పందించాలని కార్పొరేటర్ శ్రవణ్ జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బందికి సూచించారు. సర్దార్ పటేల్ నగర్‌నగర్‌లో బుధవారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు నాలా పూడికతో పాటు దోమల బెడద, మ్యాన్‌హోల్ నుంచి మురుగు పారడం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఐఆర్‌టీ (ఇమిడియట్ రెస్పాన్స్ టీం) సిబ్బంది తీరు మారాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ



సర్దార్ పటేల్‌నగర్‌నగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్

ఖమ్మం తరలిన టీఆర్ఎస్ శ్రేణులు



మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి నివాసం నుంచి తరలివెళ్తున్న ఎమ్మెల్యేలు

మల్కాజిగిరి: ఖమ్మంలో బీఆర్ఎస్ బహిరంగ సభకు బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి నివాసం నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, వివేకానంద, మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, నాయకులు జీఎన్వీ సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మల్లాపూర్, నాచారం నుంచి..

మల్లాపూర్: బీఆర్ఎస్ సభకు మల్లాపూర్ డివిజన్ కార్పొటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు తరలివెళ్లారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వాసుగౌడ్, ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు. నాచారం నుంచి డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, దాసరి కర్ణ, దేవులపల్లి యాదగిరి, శ్రీరామ్ సత్యనారాయణ, కృష్ణ తదితరులు ఉన్నారు.



కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి తదితరులు



నాచారం డివిజన్ బీఆర్ఎస్ నేతలు

నేడు పీహెచ్‌డీ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పీహెచ్‌డీ ఫలితాలు నేడు విడుదల చేయనున్నట్లు పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.పాండురంగారెడ్డి బుధవారం తెలిపారు. గత నెల 1, 2, 3 తేదీలలో 47 సబ్జెక్టులకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు 6656 మంది హాజరయ్యారని నేడు సాయంత్రం 4 గంటలకు వీసీ ప్రొ.రవీందర్ తన కార్యాలయంలోని ఈసీ హాల్లో ఫలితాలను విడుదల చేస్తారన్నారు. ర్యాంక్ కార్డులను ప్రత్యేకంగా జారీ చేయబోమని ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

ఆభరణాలు తయారు చేసే దుకాణంలో బాలుడి ఆత్మహత్య

రాంగోపాల్‌పేట్: బంగారు ఆభరణాలు తయారు చేసే దుకాణంలో పనిచేస్తున్న ఓ బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన అలీ హుస్సేన్ మెదక్‌తో పాటు రంగ్రేజీ బజార్‌లో బంగారు ఆభరణాలు తయారు చేసే దుకాణాలను నిర్వహిస్తున్నాడు. ఆరు నెలల క్రితం వెస్ట్ బెంగాల్ హుగ్లీకి చెందిన కాశీనాథ్ కుమారుడు సుబ్రత సంత్ర (17)ను బంగారు దుకాణంలో పనిచేసేందుకు రప్పించారు. కండోజీబజార్‌లో మరో ఐదు మందితో కలిసి ఇతన్ని అక్కడే బస, పని చేసే ఏర్పాట్లు చేశారు. వీరందరు ఇక్కడే పనిచేస్తూ అదే గదిలో నివసిస్తుంటారు. మంగళవారం సుబ్రత సంత్ర బాత్రూమ్‌కు వెళ్లి ఎంతకు బయటకు రాలేదు. అనుమానం వచ్చిన తోటివారు తలుపులు తెరిచి చూడగా తాడుతో బాత్రూమ్‌లో ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారమిచ్చి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

మానవ హక్కులు కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం..

వెస్ట్ బెంగాల్‌కు చెందిన కొంత మంది వ్యాపారులు అక్కడి నుంచే చిన్న పిల్లలను తీసుకుని వచ్చి బానిసలుగా మారుస్తున్నారని వీరిపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని జన తెలంగాణ రైట్ సొసైటీ ఉపాధ్యక్షులు నర్సింగం సతీష్ తెలిపారు. వేలాది మంది చిన్నారులు మగ్గిపోతున్నారని కార్మిక శాఖ, జీహెచ్‌ఎంసీ, పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు.

నేటి నుంచి కంటి వెలుగు



నాచారం భవానీనగర్ కమ్యూనిటీ హాల్‌లో పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

- కంటి వెలుగు కేంద్రాలు ఇవే..
- ఆధార్ కార్డు తప్పనిసరి

రామంతాపూర్: ఉప్పల్ సర్కిల్‌లోని రామంతాపూర్, చిలుకానగర్, హబ్సిగూడ, ఉప్పల్ డివిజన్లలో కంటి వెలుగు నేటినుంచి ప్రారంభమవుతుందని ఉప్పల్ సర్కిల్ డీసీ అరుణకుమారి తెలిపారు. ఈ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. చిలుకానగర్ డివిజన్, బ్యాంకు కాలనీ కమ్యూనిటీహాల్, చిలుకానగర్ ఎస్సీ కమ్యూనిటీహాల్, ఉప్పల్ డివిజన్‌లో ఇందిరానగర్ కమ్యూనిటీహాల్, రామంతాపూర్ డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయం ఓల్డ్ రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్‌లో జైసంతోషి నగర్ కాలనీ జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీహాల్.

కాప్రా సర్కిల్‌లోని ఆరు డివిజన్లలో..

కాప్రా: కాప్రా సర్కిల్‌లోని ఆరు డివిజన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్లలో 7 కంటి వెలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాప్రా డివిజన్ హస్తినాపూర్(గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ కేంద్రం), ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్(కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్రం), కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియా(భవానీనగర్ కమ్యూనిటీ హాల్ కేంద్రం), చర్లపల్లి డివిజన్ నెహ్రూనగర్(ఈసీనగర్ సీనియర్ సిటీజన్ భవనం కేంద్రం), మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురం కాలనీ(హెచ్‌బీ కాలనీ వార్డు ఆఫీస్ కేంద్రం), మల్లాపూర్ డివిజన్ బాబానగర్(గౌడసంఘం కమ్యూనిటీ హాల్ కేంద్రం), నాచారం డివిజన్ ఎర్రకుంట(భవానీనగర్ కమ్యూనిటీ హాల్ కేంద్రం).

సద్వినియోగం చేసుకోండి

అల్వాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని అల్వాల్ డీసీ నాగమణి అన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో మచ్చబొల్లారం వార్డు కార్యాలయం, జానకీనగర్ పార్కు, సుభాష్‌నగర్ వార్డు కార్యాలయం, ఇందిరానగర్ మహిళా భవన్‌లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. స్థానికులు ఆధార్ కార్డుతో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

ఏర్పాట్లు పూర్తి

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని కౌండిన్య భవన్, నాచారం భవానీ నగర్ కమ్యూనిటీహాల్‌లో కంటి వెలుగును ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించానున్నారు. నాచారం భవానీనగర్ కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు ఏర్పాట్లను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బుధవారం పరిశీలించారు. నాచారం ఏఈ లింగారావు, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, యాకస్వామి, కాలనీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, సాంబశివ రావు తదితరులు ఉన్నారు.



భవానీనగర్‌లో కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న యూసీడీ బృందం



కంటి వెలుగుకు ఏర్పాట్లు చేస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

పేద కుటుంబానికి చేయూత



నవీన్‌రెడ్డి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, దయాకర్‌రెడ్డి దంపతులు

ఉప్పల్: ఉప్పల్‌కు చెందిన డ్రైవర్ నవీన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ పోగులు సుగుణ దయాకర్‌రెడ్డి దంపతులు బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా రూ.75 వేల చెక్కును నవీన్ భార్యకు అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి పెద్దదిక్కుగా సాయం అందజేసిన పోగుల దయాకర్‌రెడ్డి దంపతులను లక్ష్మారెడ్డి అభినందించారు. మేకల మధుసూదన్‌రెడ్డి, పోగుల ఎల్లారెడ్డి, పల్లె రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, పంగ రాజేశ్వర్ రెడ్డి, బింగి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్ర భవనం ప్రారంభం

మేడ్చల్: గౌడవెల్లి గ్రామంలో శిధిలావస్థకు చేరిన ఆరోగ్య కేంద్ర భవనం ను నూతన భవనంలోకి మార్చి సర్పంచ్ సురెందర్‌ముదిరాజ్ నూతన భవణంను ప్రారంభించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్య ఉపకేంద్రాన్ని తాత్కాలిక భవనంలోకి మార్చామని త్వరలోనే పక్కా భవనం నిర్మిస్తామని అన్నారు. ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు పశువైద్య శాలను తాత్కాలిక భవనంలోకి మార్చామని త్వరగా పశువైద్య శాలకు నూతన భవనం నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానంద్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి,శివకుమార్, గణేష్, రాజుగౌడ్ , సుధాకర్, గోపాల్ మాజీ సర్పంచ్‌లు భగవాన్‌దాస్, జగన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

కాప్రా: టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కాప్రా, ఏఎస్‌రావునగర్‌లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్‌ఏ రహీం ఆధ్వర్యంలో బుధవారం జమ్మిగడ్డలోని ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు స్థానికులు నివాళులర్పించారు. నీరుకొండ సతీష్‌బాబు, ముదిగొండ పాండు, జస్వ రాములు, ఆనంద్‌చారి, పరందామచారి, బోళ్ల వెంకటేష్, నాగేశ్వర్‌రావు, కాట్‌రాజు, జనార్దన్, టింకు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ కృష్ణ హోటల్ చౌరస్తాలో..

రామంతాపూర్: రామంతాపూర్ కృష్ణ హోటల్ చౌరస్తాలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. టీడీపీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, నాయకులు గిరిబాబు, భిక్షపతి, మల్లేష్, యాదగిరి, ప్రకాష్, సత్తయ్యయాదవ్, నర్సింహ, మహబూబ్, ఇజాజ్, విజయ, అనసూయమ్మ, చంద్రం తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్ కృష్ణ హోటల్ చౌరస్తాలో..

సఫిల్‌గూడ ఎన్టీఆర్ విగ్రహం వద్ద..

మల్కాజిగిరి: సఫిల్‌గూడ ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం టీడీపీ నాయకులు కరణం గోపి, చంద్రశేఖర్ నివాళులర్పించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, భిక్షపతిగౌడ్, రామక్రిష్ణ, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్‌నగర్‌లో..

గౌతమ్‌నగర్: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గౌతమ్ నగర్‌లో నివాళులర్పించారు. చింతల అంజమ్మనర్సింగ్‌రావు ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఓల్డ్ మల్కాజిగిరిలో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గౌడ్, నాయకులు సంతోష్ సాగర్, నరేష్‌ముదిరాజ్, పితాని సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, దుర్గప్రసాద్‌చారి, ప్రణయ్‌చంద్ర, ప్రమోద్, రాము, జోసఫ్, విజయ్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.



జమ్మిగడ్డలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్థానిక నేతలు



నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



గౌతమ్‌నగర్‌లో..